


హైదరాబాద్ వార్త



# ఉచిత బియ్యం పక్కదారి..!

**-వండి తినడానికి లబ్ధిదారుల అనాసక్తి -కిలో రూ.10 చొప్పున విక్రయం**
**-ఇడ్లీ, దోశ పిండి వంటలకు వినియోగం -బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్న రేషన్ బియ్యం**

**హైదరాబాద్, డిసెంబరు 15 ప్రభాతవార్త**
ప్రభుత్వ రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న ఉచిత బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్నాయి. తాము డ్రా చేస్తున్న బియ్యాన్ని కొందరు లబ్ధిదారులు కిలో రూ.10లు చొప్పున విక్రయిస్తుండటంతో అధికారులను విస్మయానికి గురిచేస్తోంది. నగరంతోపాటు శివారు ప్రాంతాల్లో తరచుగా పీడిఎస్ బియ్యాన్ని సివిల్ సప్లయిస్ అధికారులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుంటున్నా..ఈ దందా ఆగడంలేదు.కొందరు లబ్ధిదారులు రేషన్ షాపు వద్దనే ఉచిత బియ్యాన్ని నగదు రూపంలో మార్చుకుంటున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. నెలవారీ కోటా డ్రాలో ఒక యూనిట్ కోటా బియ్యం మినహా మిగతా యూనిట్ల కోటాను డీలర్లకు అప్పగించి నగదు రూపంలో బదిలీ చేసుకుంటున్నారు. వాస్తవంగా ప్రభుత్వ చౌకధరల దుకాణాల్లో ఈ–పాస్ (బయోమెట్రిక్) అమలు కంటే ముందు రేషన్ ఢీలర్లు చేతివాటం ప్రదర్శించి డ్రా చేయని లబ్ధిదారుల సబ్సిడీ సరుకులు గుట్టుచప్పుడు కాకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకునే వారు. సంస్కరణలో భాగంగా ఈ–పాస్ అమలుతో లబ్ధిదారుల బయోమెట్రిక్ ఐరిస్ ఓటీపీ తప్పనిసరి కావడంతో డీలర్లు లబ్ధిదారుల ప్రమేయంతో చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. లబ్ధిదారులచే ఈ–పాస్‌పై బయోమెట్రిక్ తీసుకొని అక్రమ తంతు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ–పాస్ ద్వారా బియ్యం కోటా డ్రా కాగానే లబ్ధిదారుల అంగీకా రంతో బియ్యంబదులు నగదు ముట్టజెప్పడం తంతుగా మారింది.



**బియ్యం తినడానికి ఆసక్తి కనబర్చడంలేదు..**
రేషన్ బియ్యం వండి తినడానికి లబ్ధిదారులు పెద్దగా ఆసక్తి కనబర్చడంలేదు. బియ్యం దొడ్డుగా, నాసిరకం, ముక్కిపోయి ఉండడం, వండి తిన్న తర్వాత జీర్ణం కాకపోవడం వంటి ప్రధాన కారణంగా వాటిని తినడానికి ఆసక్తి చూపచడం లేదని పలువురు పేర్కొంటున్నారు.కుటుంబం గడవని పేదలు మినహా మిగతా కుటుంబాలు రేషన్ బియ్యాన్ని ఇడ్లీ, దోశ, పిండి ఒంటలకు వినియోగిస్తున్నారు. ప్రతి నెలా ఉచితంగా అందుతుండటంతో అవసరానికి మించి నిల్వలు ఉండటంతో ఇంటి వద్దకు వచ్చే చిరు వ్యాపారులకు, ఇడ్లీ, దోశ, మిర్చీ కేంద్రాలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతి నెలా సుమారు 80 నుంచి 90 శాతం కోటా డ్రా అవుతోంది.

**నిద్రమత్తులో నిఘా..**
పీడీఎస్ బియనయం అక్రమ దందాను అడ్డు కట్టవేయాల్సిన పౌరసరఫరాల శాఖ నిద్రమత్తులో జోగుతోంది. అడపాదడపా విజిలెన్స్ ఎన్స్‌ఫోర్స్‌మెంట్, పోలీసుల దాడుల్లో పీడీఎస్ బియ్యం క్వింటాళ్ల కొద్దీ పట్టుబడుతోంది.ఎల్బీనగర్, అత్తాపూర్, రాజేంద్రనగర్, మహేశ్వరం,హయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో వందలాది క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకున్నారు. స్పెషల్ డ్రైవ్ సమయంలో బియ్యం వ్యాపారులు ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్ అన్నచందంగా మౌన పాత్ర పోషిస్తున్నారు. ఆ తర్వాత తిరిగి దందాను కొనసాగించడం షరా మామూలుగా మారింది. మొతంమీద వందలాది క్వింటాళ్ల రేషన్ బియ్యం..అటు కార్డుదారులకు పంపిణి చేయ్య లేదు..ఇటు డీలర్ల దగ్గరా లేవు.. మరేమయ్యా యంటే సమాధానమే లేకపోవడం గమనార్హం.

# ఓల్డ్‌సిటీ మెట్రో కోసం రోడ్డు విస్తరణ పనులు ముమ్మరం..!

**-పనుల ప్రగతిపై ఎప్పటికప్పుడు సిఎం సమీక్ష**



పాతబస్తీ మెట్రో కారిడార్ కోసం రోడ్డు విస్తరణకు మార్కింగ్ చేస్తున్న సిబ్బంది

**హైదరాబాద్, డిసెంబరు 15 ప్రభాతవార్త**
ఓల్డ్ సిటీలో మెట్రో రైల్‌ను త్వరగా పట్టాలు ఎక్కించడానికి సంబంధించిన స్థల సేకరణ ప్రక్రియ వేగవంతం అయింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు దాదాపు ఏడున్నర కిలోమీటర్ల నిడివి గల ఎంజీబీఎస్–చంద్రాయణ గుట్ట మార్గంలో భూసేకరణ పనులు ముమ్మరమయ్యాయి. రోడ్డు విస్తరణకు గుర్తించిన 1100 ఆస్తుల సేకరణ చకచకా సాగుతోంది. భూసేకరణ చట్టానికి లోబడి ఈ ప్రభావిత 1100 ఆస్తులకుగాను ఇప్పటికే 900 ఆస్తులకు సంబంధించిన రిక్విజిషన్‌ని జిల్లా కలెక్టర్‌కి సమర్పించామని, వాటిలో 800 ఆస్తులకు సంబంధించిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌ను దఫదఫాలుగా కలెక్టర్ జారీ చేసారని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. నోటిఫై చేసిన ఆస్తులలో 400 ఆస్తులకు ప్రిలిమినరీ డిక్లరేషన్‌ను కలెక్టర్ జారీ చేయడం పూర్తయ్యిందని ఆయన చెప్పారు. 200 ప్రభావిత ఆస్తుల పరిహారానికి సంబంధించిన అవార్డులను ఈ నెలాఖరులోగా ప్రకటించడం పూర్తవుతుందని ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. తదనంతరం వెంటనే వాటికి పరిహారం చెల్లించి వాటిని కూల్చే పనులు ప్రారంభం అవుతాయి. తద్వారా మెట్రో రైల్ మార్గ నిర్మాణాన్ని సుగమం చేయనున్నట్టు ఆయన స్పష్టం చేశారు. ఈ మార్గంలో ఉన్న వివిధ నిర్మాణాలు, ప్రభావిత ఆస్తుల యాజమానులతో సానులంగా చర్చించి, వాటిని భూసేకరణ చట్టం ప్రకారం సేకరించి రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నట్టు ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. రోడ్డు విస్తరణలోను, మెట్రో నిర్మాణంలోను మతపరమైన మరియు చారిత్రక కట్టడాలన్నిటినీ తప్పించి వాటిని ఇంజినీరింగ్ సొల్యూషన్ల తో పరిరక్షిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. మెట్రో రైల్ రాకతో పాత నగరం ఎంతో ఆకర్షణీయ ప్రాంతంగా రూపుదాల్చుకోబోతోంది. ఉపాధి అవకాశాలు మెరుగు కావడమే కాకుండా, కాలుష్య రహితంగా ఈ ప్రాంతమంతా గొప్ప అభివృద్ధి సాధించనున్నది. ముఖ్యమంత్రి ఇక్కడి మెట్రో రైల్ మార్గం విషయంలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలక్టర్ అనుదీప్ దురిశెట్టి సంయుక్తంగా ఈ భూసేకరణ ప్రక్రియను నిరంతరం సమీక్షిస్తున్నారు. పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రికి వివరిస్తున్నారు.

# పబ్‌లు ఎంతవరకు సేఫ్..?



**-అడ్డగోలుగా ఇంటీరియర్ డిజైనింగ్..డిజేల ఏర్పాటు**
**-పరిమితికి మించి శబ్దకాలుష్యం ..స్థానికులకు ఆటంకం**
**-అనుకోని సంఘటనలు జరిగినప్పుడు నోటీసులు జారీ**
**-ఆ తర్వాత చూసిచూడనట్లు పోలీస్,ఎక్సైజ్ అధికారుల తీరు**
**-అత్యధిక పబ్బుల్లో భద్రతా ప్రమాణాలు అంతంత మాత్రమే**
**-నిర్వాహకులకు రాజకీయ అండదండలు ఉండటమే కారణం**

**హైదరాబాద్, డిసెంబరు 15 ,ప్రభాతవార్త:**
హైదరాబాద్ పబ్‌లలో పరిస్థితి ఏంటీ ? ఇదే విషయాన్ని అగ్నిమాపక విభాగం..పోలీస్ అధికారులను అడిగితే ..ఇప్పటివరకు పబ్‌లో భద్రత ఉందా అన్నకోణంలో తనిఖీలు చేయలేదనే సమాధానం వినిపిస్తుంది. వందలామదంది యువతీ యువకులు నిత్యం పబ్‌లకు వస్తూ వేడుకలు జరపుకుంటారు. అయితే ఇక్కడి పబ్‌లలో ప్రాణాలకు రక్షణ ఉందా..? అనుకుకోని ప్రమాదం జరిగితే సురక్షితంగా బయటపడగలమా.. మద్యం మత్తులో ఉండే వారిని నిర్వాహాకులు జాగ్రత్తగా బయటకు పంపగలా ..అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే బహుళ అంతస్తులు నిర్మిస్తున్న యజమానులు ఎలాంటి భద్రతా నిబంధనలు పాటించకుండానే పబ్బులు, హోటళ్లు, ఆసుపత్రులు, బార్‌అండ్ రెస్టారెంట్లకు అద్దెకు ఇస్తున్నారు. మూడు కమిషనరేట్‌ల పరిధిలో 600లకు పైకుపైగా బార్‌అండ్ రెస్టారెంట్లు ఉండగా ..వాటిలో సుమారు 130వరకు పబ్‌లుగా మార్చేశారు. వీటిలో నిర్వాహాకులు బహుల అంతస్తుల్లోని 3,4 ఫ్లోర్‌లలో నిర్వహిస్తుంటారు. వీటిలో 80శాతం పైగా భవనాలకు ఎలాంటి ఫైర్ అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారు.

**కళ్లు జిగేల్‌మనే లైటింగ్..**
నిత్యం వేలమంది యువతీ, యువకులు పబ్‌కు వస్తుంటారు. నిర్వాహాకులు కస్టమర్లను చిన్న ద్వారం గుండా లోపలికి పంపిస్తారు. లోపలక అంతా ఒకగుహాలా ఉంటుంది. పబ్‌లలో కళ్లు జిగేల్ మనిపించే లైటింగ్‌లకు ప్రాధాన్యం ఇస్తారు. డై డిస్కో, కలర్ లైటింగ్ వంటి వ్యవస్థలను పబ్‌లలో అమరుస్తుంటారు. ఈవెలుగుల్లో కుర్రకారు నృత్యాలు చేస్తూ హంగామా చేస్తుంటారు. అయితే ఈలైటింగ్‌ల నుంచి అతిప్రమాదకరమైన వేడి వస్తుంటుంది. ఈవేడి పార్టీ ప్రియులమీద ప్రభావం చూపించకుండా నిర్వాహాకులు సెంట్రల్ ఏసీ సిస్టమ్‌ను అమరుస్తారు. అయితే ప్రతినాలుగు నెలలకోసారి ఒక్కడ వాడే వైరింగ్ మార్చాల్సి ఉంటుంది. కానీ నిర్వాహాకులు కక్కుర్తి కొద్ది పాత వైర్లనే జాయింట్‌లు చేసి నడిపిస్తుంటారు. ఇక్కడ ఏర్పడే షార్ట్ సర్క్యూట్ అగ్ని ప్రమాదాలకు దారి తీస్తుంది. గతంలో ముంబైలో జరిగిన ఓ దుర్ఘటకు ఇదే కారణమని పోలీసులు విచారణలో తేల్చారు.

**హోరెత్తించే సంగీతం..**
హోరెత్తించే సంగీతమే పార్టీలలో కీలకం. వేల వాట్ల సంగీతం బయటివారికి వినిపించకుండా పబ్ నిర్వాహాకులు సౌండ్‌ప్రూఫ్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. లేదంటే సిటీపోలీస్‌యాక్ట్ ప్రకారం నేరం అవుతుంది. లోపలి సంగీతం బయటకు వినిపించకుండా ఉండేందుకు శాశ్వత నిర్మాణాలు చేపట్టాల్సి వస్తుంది. ఖర్చుతో పాటు ఇంటీరియర్ డిజైన్‌ల ఇబ్బందులు ఎదురవుతాయని భావించిన నిర్వాహాకులు తాత్కాలిక ప్రాతిపదికన సౌండ్ ప్రూఫ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. కార్డ్‌బోర్డు, రెక్సిన్, స్పాంజ్‌లతో కూడిన సౌండ్ ప్రూఫ్ ఏర్పాట్లను చేస్తున్నారు. అయినప్పటికీ కొన్నిపబ్‌లలో అవికూడా ఏర్పాటు చేయకుండా నిర్వహిస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు.

**భద్రతా ప్రమాణాలు పాటించాలి..**
బార్‌లు,పబ్‌లు,రెస్టారెంట్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతాపరమైన చర్యలు పాటించాలని ముఖ్యంగా ఫైర్‌సేఫ్టీ పద్దతులు పాటించాలని అగ్నిమాపకశాఖ అధికారులు అంటున్నారు. నిబంధనల ప్రకారం పబ్బులు నిర్వహిస్తున్న భవనానికి ఖచ్చితంగా ఫైర్ అనుమతులు ఉండాలి. వందలాందిమంది వచ్చే ప్రాంతం కావడంతో నిర్వాహాకులు రెండు పెద్దపెద్ద సేఫ్టీ డోర్‌లను ఏర్పాటు చేసుకోవాలి. ఫైర్ ఎగ్జిట్ సిస్టమ్ ఉండాలి, ఫైర్ అలారమ్స్ఏర్పాటు చేయడం తోపాటు ప్రమాదం జరిగిన వెంటనే తెరుచుకుని మంటలు అర్పే విధంగా స్పింకర్లను అమర్చుకోవాలి.అలాగే పెద్దపెద్ద ఈవెంట్లు జరిగేటప్పుడు నిర్వాహాకులు ఎక్కువ మంది సహాయకులను నియమించుకుని వేడుకలు జరుగుతున్న ప్రాంతంలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి.

**చర్యలకు ముందుకు రాని అధికారులు...**
పబ్‌ల అడ్డగోలు బాగోతంపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఏమాత్రం ముందుకు రావడంలేదు.
కేవలం మీడియాలో వచ్చిన కథనాలతో పాటు ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్న సమయంలో మాత్రమే తూతూమంత్రంగా చర్యలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కేవలం నోటీసులు ఇవ్వడం ఆతర్వాత చూసిచూడనట్లుగా వ్యవహరించడం పరిపాటిగా మారింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 15రోజుల నుండి మొదలు ఆరు నెలల వరకు పబ్‌ల లైసెన్స్ రద్దుచేసే ఆబ్కారీ అధికారులకు ఉంటుంది. కానీ అదికారులు ముందుకుకావడం లేదు. దానికి కారణం పబ్‌లపై చర య్యలు తీసుకునే సదరు అధికా రులపై రాజకీయ నేతల ఒత్తిడి ఉండటమే కార ణం అని తెలుస్తుంది.

## గ్రూప్-2 పరీక్ష కేంద్రం కలెక్టర్ తనిఖీ



మెహదీపట్నంలోని సెయింట్ అన్స్ బాలికల జూనియర్ కళాశాలలో గల పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్2 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.ఆదివారం మెహదీపట్నం సంతోష్‌నగర్ సెయింట్ అన్స్ బాలికల జూనియర్ కళాశాలలో గల పరీక్ష కేంద్రంలోని గ్రూప్2 పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతించకూడదని అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓఎంఆర్ )పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని పరీక్ష ముగిసేంత వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆదివారం రోజు ఉదయం జరిగిన గ్రూప్2 పేపర్1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు జిల్లాలోని 101 పరీక్ష కేంద్రాల్లో 48012 అభ్యర్థులకు గాను 19208 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని, ఇందులో 40.01 శాతం నమోదైనట్లు తెలిపారు. 28804 మంది అభ్యర్థులు ఆబ్సెంట్ అయ్యారని, మధ్యాహ్నం జరిగిన పేపర్2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్షకు 48012 అభ్యర్థుల గాను 18879 మంది పరీక్ష రాశారని, ఇందులో 39.32 శాతం నమోదైనట్లు తెలిపారు. 29133మంది గైర్ హాజరయ్యారని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయరాణి, పోలీస్ అధికారులు, అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచింపజేసిన విజయానిరుద్ధం పద్యనాటక ప్రదర్శన



పద్యనాటక ప్రదర్శనల్లోని ఒక దృశ్యం

**నాంపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ, తెలంగాణ నాటక సమాజాల సమాఖ్యల సౌజన్యంతో శివాని ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్థ 15వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో 9రోజులపాటు జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పద్యనాటక పోటీల నవరాత్రుల్లో 4వరోజు ఆదివారం డా. జంధ్యాల సుబ్బలక్ష్మి రచన, దేవరాజ్ వీరేందర్‌రావు దర్శకత్వంలో హనుమకొండకు చెందిన వరంగల్ స్టార్ బ్రదర్స్ సాంస్కృతిక కళాపరిషత్ ఆధ్వర్యంలో వినూతన ఒరవడితో విజయానిరుద్ధం పద్యపాటకం అద్భుతంగా ప్రదర్శింపబడి ఆలోచింపజేసింది. తదుపరి భగవద్గీత సత్యంగ్ వారి భగవద్గీతా పారాయణము అద్భుతంగా ప్రదర్శింపబడ్డది. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు బాపనపల్లి పరమేశ్వర్, ఎండి పి.హరిప్రసాద్, సలహాదారు శివనారాయణ, ఆకుల సదానందం, ఏటూరి హరినాథ్ తదితరులు పాల్గొని కళాకారులను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

## ఇందిరాగాంధీపురం నాలాను పరిశీలించిన నార్త్‌జోన్ డిసిపి



ఇందిరాగాంధీపురం నాలాను పరిశీలిస్తున్న డీసీపీ సాధనా రష్మీపెరుమాళ్.

**బేగంపేట డిశంబరు 15,ప్రభాతవార్త**
ఫతేనగర్ డివిజన్ ఇందిరాగాంధీపురం నాలాలో పడి బాలుడు కొట్టుకుపోయిన ఘటనపై వివరాలు తెల్సుకునేందుకు ఆదివారం నార్త్‌జోన్ డీసీపీ సాధనా రష్మీ పెరుమాళ్ సంఘటన జరిగిన ప్రాంతంలోని నాలాను బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి,బేగంపేట ఇన్స్‌పెక్టర్ చిర్ర రామయ్యలతో కల్సి పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక ఇందిరాగాంధీపురం బస్తీ వాసులను అడిగి వివరాలు తెల్సుకున్నారు.ఈ సందర్భంగా బాలుడు ఎటునుంచి వచ్చి నాలాలోకి ఎలా వెళ్లాడు తదితర వివరాలను వారిని అడిగి తెల్సుకున్నారు. అనంతరం పరేడ్‌గ్రౌండ్ సమీపంలోని శ్మశాన వాటికను పరిశీలించారు.నార్త్‌జోన్ డీసీపీ వెంట బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి,ఇన్స్‌పెక్టర్ చిర్ర రామయ్య,డీఐ మదన్‌మోహన్‌రెడ్డి,ఎస్సై జయచందర్ తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప మహాపడిపూజలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



వెంకటగిరిలో జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి మమహాపడిపూజలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**యూసుఫ్‌గూడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**
అయ్యప్ప స్వాములుఎంతో నిష్టనియమాలతో ఉపవాస దీక్షలు ఉంటూ మాలాధారణ చేపడతారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని వెంకటగిరిలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే లంకల దీపక్‌రెడ్డి, కుంబాల గంగరాజు, బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీస్, మోహన్, ఆలయ కమిటి సభ్యులు సుదర్శన్‌రావు, నర్సింగ్‌రావు, శ్రీశైలం యాదవ్, ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ శర్మ, చంద్ర శేఖర్ శర్మ, వేణు శర్మ, సందీప్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళి



**అత్తాపూర్ డిసెంబరు15,ప్రభాతవార్త :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 74వ వర్ధంతి సందర్భంగా అత్తాపూర్ డివిజన్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తా హైదర్ గూడ పిల్లర్ నెంబర్ 143 వద్ద అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సాబాధ విజయ్ కుమార్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగుడెం మల్లారెడ్డి ,రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మోంద్ర కొమురయ్య,అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్ ,రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధానకార్యదర్శి సుల్గె వెంకటేష్ నల్లింగ్ రమేష్ రాచూరి రాజశేఖర్ నల్లుట్ల జగన్ సుధాకర్ రెడ్డి కీర్తి శ్రీనివాస్ మ్యాడం రాము విట్టల్ కైలా రవీందర్ రెడ్డి సుల్గె మల్లేష అత్తాపూర్ డివిజన్ ప్రధానకార్యదర్శులు రావుల జగన్ గౌరిగె రాజు ఫైల్వాన్ వరదరాజు కృష్ణరెడ్డి శ్రీకాంత్ చారి బాలక్రిష్ణ బర్ల మల్లారెడ్డి కడెం నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు .

## బిఆర్ఎస్ హయాంలోనే క్రిస్మస్ పండుగకు ప్రాధాన్యం

**-మాజీ మంత్రి కెటిఆర్**



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్.

**యూసుఫ్‌గూడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో అన్ని మతాలకు ప్రాధాన్యతను ఇస్తూ పండుగలను అధికారికంగా నిర్వహించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని రహ్మత్‌నగర్, ఎస్‌పిఆర్‌హిల్స్ గ్రౌండ్‌లో బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జూబ్లీహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅ తిధిగా పాల్గొని క్రిస్మస్ కేక్ కట్‌చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వ హాయాంలో రాష్ట్ర వ్యాప్తంగా పేద క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలతో పాటు జిహెచ్ఎమ్‌సి పరిధిలోని చర్చిలకు రూ.3కోట్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వందేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధిని మరిచారని ఏ పండుగలకు కూడా బహుమతులు ఇవ్వడం లేదన్నారు. అన్ని గమనిస్తున్నారని సమయం వచ్చినపుడు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈసందర్భంగా స్టీఫెన్ పాల్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ఈకార్యక్రమంలో జూబ్లీహిల్స్ మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్, మాజీ ఎమ్మెల్యే బాల్కా సుమన్, బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోడు శ్రావన్, కార్పొరేటర్‌లు దేదిప్యవిజయ్‌కుమార్, రాజ్‌కుమార్ పటేల్,నాయకులు విజయ్‌కుమార్, కృష్ణమోహన్, విజయ్‌సింహా రెడ్డి, జెయల్ మేరి,పాల్గొన్నారు.

## అసలైన కళాకారులకు అన్యాయం

**సైఫాబాద్, డిసెంబరు 15 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన విజయవంతంగా కొనసాగించి ముగించుకున్న సందర్భంలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు, వాటి ద్వారా లబ్ధి పొందిన విధానం గురించి కళారూపంగా సంగీత నాటక కళాకారుల ప్రదర్శనలో అసలైన కళాకారులకు అన్యాయం జరిగిందని డెక్కన్ థియేటర్ స్కాలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.డి.ఖాజామన్సుర్ ఆరోపించారు. సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల ఈ ప్రదర్శన కార్యక్రమానికి బయట వ్యక్తులను కిరాయికి కొంత మందిని తీసుకువచ్చి కళలను నమ్ముకుని జీవిస్తున్న కళాకారులకు తీరని అన్యాయం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాకారుల ప్రదర్శనకు 4 రోజుల ముందు అలేఖ్య తీసుకు వచ్చిన వ్యక్తులకు తర్ఫీదు ఇచ్చి వారిచే 21 రోజుల పాటు కళా ప్రదర్శనలు ఇప్పించారని ఆయన ఆరోపించారు. ఈ ప్రదర్శనకు ప్రభుత్వం సుమారు ఒక కోటి రూపాయలు కేటాయించిందని, ఇందులో కొంత డబ్బును అలేఖ్య దారి మళ్ళించారని ఆయన చెప్పారు. రాష్ట్రం మొత్తం రంగస్థల, నాట్య, సంగీత శాస్త్రంలో యూనివర్సిటి స్థాయిలో విద్యను అభ్యసించిన నిరుద్యోగ యువత 3వేల మంది ఉన్నారని, వీరు కాక కళాజాతాలకు సంబంధించిన వారు మరో రెండు వేల మంది ఉన్నారని, వీరంతా ప్రభుత్వం తరపున కళా ప్రదర్శనలు చేస్తున్నారని ఆయన తెలిపారు. వీరిని కాదని అలేఖ్య బయట నుంచి 40 మందిని తీసుకువచ్చి ప్రదర్శనలు ఇప్పించడం, నిధులు దారి మళ్ళించడం అన్యాయమన్నారు. ఈ విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకొని కళాకారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## చలి కాలంలో వృద్దులను అదుకోవాలి



వృద్ధ మహిళలకు బ్లాకెట్స్ పంపిణి చేస్తున్న సంజయ్‌కుమార్

**సైఫాబాద్, డిసెంబరు 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వీస్తున్న చలిగాలలను తట్టుకోలేక అల్లాడిపోతున్న పేదలకు బ్లాకెట్స్‌ను ఉచితంగా పంపిణి చేసి అదుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని టిజిఎడబ్ల్యూఎ కార్యదర్శి తెలుకుంట సంజయ్‌కుమార్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం నాడిక్కడ శ్రీకర్ సత్య సేవా సహకార సమాఖ్య ఆధ్వర్యంలో వృద్దులైన పేద మహిళలకు ఉచితంగా బ్లాకెట్స్ పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. చలికాలంలో వృద్దులు చాలా జాగ్రత్తగా ఉండాలని పోషకాలు ఉన్న వేడి, వేడి ఆహార పదార్ధాలను తీసుకోవాలని, నడుస్తుండాలని, సులభంగా వ్యాయామాలు చేస్తూ శరీరానికి వేడి కలిగిస్తూ ఉండాలని సూచించారు. ముఖ్యంగా గుండు, ఊపిరితిత్తులు వ్యాధుల బారిన పడకుండా వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ, మనిగండ్ల శ్రీనివాస్‌గుప్తా, జె.నాగరాజు పాల్గొన్నారు.

### సాహిత్య అశ్రువర్ణం మయూఖ పుస్తకాల ఆవిష్కరణోత్సవం

**నాంపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త :** తెలంగాణ రచయితల సంఘం, వరంగల్-జంట నగరాలశాఖ సంయుక్త నిర్వహణలో ప్రముఖ రచయిత్రుల అశ్రువర్ణం, మయూఖ ముఖాముకి పుస్తకాల ఆవిష్కరణత్సోవం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఘనంగా ఘనంగా నిర్వహించనున్నారు. డిసెంబరు 21 శనివారం ఉదయం 10గంటలకు పి.శ్రీనివాసరావు సభాధ్యక్షతన జరగనున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్ డా. నందిని సిధారెడ్డి ముఖ్యఅతిథి, ఆత్మీయ అతిథులు డా. అమృతలత, డా. కొండపల్లి నీహారిణి, కిరణ్‌బాల, పుస్తకావిష్కర్త డా. ఏనుగు నరసింహారెడ్డితో కలిసి నెల్లుట్ల రమాదేవి రచించిన రమాయణం-1 కవితా సంపుటిని; కందుకూరి శ్రీరాములు అధ్యక్షతన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు ముఖ్యఅతిథిగా విశిష్ట అతిథులు విమల కొల్లాపురం, వేణు నక్షత్రం తదితరులతో కలిసి డా. కొండపల్లి నీహారిక సంపాదకత్వం మయూఖ అంతర్జాల పత్రిక జరిపిన 45 మంది సాహితీవేత్తల ఇంటర్వ్యూల సంకలనం మయూఖ ముఖాముకి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్నట్లు నిర్వాహలు మీడియాకు తెలిపారు. అధికసంఖ్యలో సాహితీవేత్తలు, రచయితలు, ఔత్సాహికుల ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.


## బాలసుబ్రహ్మణ్యం పాటలు అజరామరం



గాయకుడు వైఎస్.రామకృష్ణకు బాలసుబ్రహ్మణ్యం సంగీత పురస్కారాన్ని అందించిన దృశ్యం

**చిక్కడపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త:**


విఖ్యాత గాయకుడు ఘంటసాల స్థానాన్ని భర్తీ చేసిన బాలసుబ్రహ్మణ్యం భిన్న భాషా చిత్రాలలో పాడి తన పేరు చిరస్థాయిగా నిలుపు కొన్నారని విదేశీ ఆంధ్రులు పేర్కొన్నారు బాలు పాటలు అజరామరం అని చెప్పారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు నేతృత్వంలో అర్ధ శతాబ్ది స్వచ్ఛంధ సాంస్కృతిక సంస్థ వంశీ ఆర్ట్స్ థియేటర్స్, వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వహణ లో మర్యాద రామన్న సినిమాలో బాలు తొలి పాటతో సినీ రంగ ప్రవేశం చేసిన సందర్భంగా ప్రముఖ గాయకుడు వై ఎస్ రామకృష్ణ బృందంచే 'బాలు పాటకు పట్టాభిషేకం' పేరిట సినీగాన లహరి జరిగింది. రామ కృష్ణ తో పాటు డాక్టర్ శంకర్ రవీంద్ర నాథ్, మణిబాబు, రమణమూర్తి, వీణ, రాధారాణి, పద్మశ్రీ, శ్యామల తదితరులు సోలో యుగళ గీతాలలో పాలుపంచుకున్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉగాండా దేశం నుంచి వంశీ ఫెస్టివల్స్ ఛైర్మన్ డాక్టర్ బి.వ్యాస కృష్ణ, దోహా (ఖతార్) నివాసి రచయిత్రి డాక్టర్ వెంకట మాధవీ లత లు పాల్గొని రామ కృష్ణను బాలసుబ్రహ్మణ్యం సంగీత పురస్కారంతో సత్కరించారు. అధ్యక్షత వహించిన వంశీ రామరాజు మాట్లాడుతూ బాలు కు తమ సంస్థ తో వున్న అనుబంధం గుర్తు చేసుకున్నారు రామ కృష్ణ తమ సంస్థ సామాజిక సేవా కార్యక్రమాలు కోసం విదేశాలలో పలు వేదిక ల పై గానం చేశారు అని అభినందించారు డాక్టర్ తెన్నేటి సుధా దేవి ఎస్‌శైలజ వంశీ కృష్ణ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయగా సుధామయి వ్యాఖ్యానం సందర్భోచితంగా చేశారు.



నార్సింగిలో ఆదివారం విష్ణువర్ధన్ స్వామి నిర్వహించిన 18.వ,మహా పడిపూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొల్లూరు కిరణ్ కుమార్ తదితరుల దృశ్యం.

## అయ్యప్ప నామ స్మరణంతో మారుమ్రోగిన నార్సింగి

**నార్సింగి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** ఆదివారం గండిపేట మండలంలోని నార్సింగి గ్రామం కలియుగ ప్రత్యక్ష దైవమైన హరిహర తనయుడు శ్రీ అయ్యప్ప స్వామి నామ స్మరణంతో మారుమ్రోగిపోయింది. ఉదయం 9.గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు గ్రామం అంతా అయ్యప్ప భజన పాటలే వినిపించాయి. అయ్యప్ప స్వాములు, భక్తులు, పుర ప్రముఖులు, మహిళలు పెద్ద ఎత్తున ఈ మహా పడిపూజలో పాల్గొని ధన్యులయ్యారు. అయ్యప్పలు పోటాపోటీగా భజన పాటలు పాడి భక్తులను భక్తిసాగరంలో ముంచెత్తారు. స్వాములతో పాటు సాధారణ ప్రజలు, భక్తులంతా పాటలు పాడి, ఆడి పరవశించిపోయారు. ఈ పడిపూజలో గండిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తితో కొలిచిన వారి కోరికలు తీరుస్తున్న కలియుగ దైవం అయ్యప్ప స్వామి భక్తులు ఏటేటా పెరుగుతూనే ఉన్నారన్నారు. కాలంతో సమానంగా పరుగులు పెడుతున్న నేటి కంప్యూటర్ యుగంలో సైతం యువతరం



నార్సింగిలో జరిగిన అయ్యప్ప స్వామి మహాపడి పూజలో పాల్గొన్న స్వాములు, గండిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్

ఆధ్యాత్మికత వైపుకు ఆకర్షితులవడం, సనాతన ధర్మంను ఆచరించడం గర్వంగా ఉందన్నారు. మనధర్మంను పాటిస్తూ, మన వారసులతో ఆచరింపచేయాలని భక్తులకు సూచించారు. ఈ మహాపడి పూజలో జెల్లి వెంకటేష్ గురుస్వామి, కాంగ్రెస్ నేత కిరణ్ కుమార్, వందలాది మంది మాల ధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి కరుణా,కటాక్షాలకు పాత్రులయ్యారు.

## ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణ పనులు నిలిపివేయాలి

**గోషామహల్,డిసెంబర్ 15ప్రభాతవార్త:** గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో ప్రభుత్వం నూతనంగా తలపెట్టిన ఉస్మానియా ఆసుపత్రి భవనం నిర్మాణం వెనక్కి తీసుకునే విధంగా ప్రభుత్వం వత్తిడి తీసుకురావాలని కోరుతూ గోషామహల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు,స్ధానిక కార్పొరేటర్ లాల్‌సింగ్,గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్‌తో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈమేరకు తాను ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో ఆసుపత్రి నిర్మాణంపై చర్చించనున్నట్లు ఎమ్మెల్యే టి.రాజాసింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డి.గోపాల్‌జీ,ఎస్.ధన్‌రాజ్,వాసు,సతీష్,రఘు పలువురికి హామి ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జననివాసాల మధ్య ఆసుపత్రి నిర్మించాల్సి అవసరం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. దీనికి తోడుఇరుకైన రహదారులు ఉండటం మూలంగా తరుచుగా ట్రాఫిక్ సమస్య నెలకొంటుందన్నారు. అంతేకాకుండా ప్రతియేటా ఎగ్జిబిషన్ మైదానంలో జరిగే ఎగ్జిబిషన్ మూలంగా విపరీ



గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో నూతన ఆసుపత్రి నిలిపివేయాలని కోరుతూ స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే రాజాసింగ్ వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

తమైన ట్రాఫిక్ కలుగుతుందన్నారు. ట్రాన్స్ పోర్టు, స్కూల్ ఉన్నాయన్నారు. విశాలమైన అఫ్జల్‌గంజ్ రహదారి ఆసుపత్రికి వచ్చేందుకుగాను ఇబ్బందులు ఎదు ర్కొంటుండగా, ఇరుకైన రహదారులు ఉన్న గోషామహల్ పోలీసు గ్రౌండ్ లో ఆసుపత్రిన్ని నిర్మించేందుకగాను ప్రభుత్వం ఆనాలోచిత నిర్ణయమని వారు అన్నారు. నిలిపివేయకుంటే ప్రజలు, ప్రజాసంఘాలతో కలిసి ధర్నాలు, నిరసనలు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్ ఏం ఘనకార్యం చేశారనే పరామర్శలు

**-రాష్ట్రమహిళా కమిషన్ ఛైర్మన్ నేరెళ్ళ శారద**

**-రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బండ్రు శోభారాణి**

**-తొక్కిసలాటలో ప్రాణపాయస్థితిలో ఉన్న శ్రీతేజ కుటుంబానికి పరామర్శ**

**చిక్కడపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త:**

హీరో అల్లు అర్జున్ ఏం ఘనకార్యం చేశారని అంతమంది వెళ్లి ఆయనను పరామర్శించారని రాష్ట్రమహిళా కమిషన్ ఛైర్మన్ నేరెళ్ళ శారద, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బండ్రు శోభారాణి విమర్శించారు. అల్లు అర్జున్ నటించిన పుష్ప-2 చిత్రం విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజను నేరెళ్ళ శారద, బండ్రు శోభారాణి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఈలలు వేసి..చప్పట్లు కొడితేనే మీరు హీరోలు, సెలబ్రెటీ అయ్యారనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. అల్లు అర్జున్‌ను పరామర్శిస్తున్న వారు, అదే ఆయన సినిమా విడుదల సందర్భంగా తొక్కిసలాటలో గాయపడి ప్రాణాపాయంలో ఉన్న బాలుడిని ఎందుకు పరామర్శించి మద్దతుగా నిలవట్లేదని ప్రశ్నించారు. 'మీకు ఒక న్యాయం, వీళ్ళకు న్యాయమా' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీతేజ కుటుంబానికి తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ నేరెళ్ళ శారద మాట్లాడుతూ సి ఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో తొక్కిసలాటలో గాయపడ్డ బా లుడు శ్రీతేజను పరామర్శించామని, ఆ కుటుంబానికి ప్రభు త్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వం చట్టప్రకారమే చర్యలు తీసుకుందని, అందులో ఎలాంటి కక్షసాధింపు చర్యలు లేవని ఆమె స్పష్టం చేశారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే క్రమబద్దీకరించాలి

**సిఎం రేవంత్‌రెడ్డికి యుగంధర్‌గౌడ్ విజ్ఞప్తి**

**సైఫాబాద్, డిసెంబరు 15 ప్రభాతవార్త:** గత రెండు దశాబ్దాలుగా పాఠశాల విద్యాభివృద్ధి కోసం కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని బిసి పొలిటికల్ జెఎసి ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షలోని అన్ని విభాగాల్లో 19,600 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు పనిచేస్తున్నారని ఏండ్ల తరబడి చాలీ చాలని వేతనాలతో జీవితాలను నెట్టుకోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికులే ఉండరని ప్రగల్బాలు పలికిందని, అధికారంలో ఉన్న పదేళ్ళు పట్టించుకోలేదని ఆయన నిశితంగా విమరి శించారు. సిఎంగా రేవంత్‌రెడ్డి బాధ్యతలను స్వీకరించిన తరువాత ఉద్యోగుల సమస్యలను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్



సమావేశంలో మాట్లాడుతున్న యుగంధర్‌గౌడ్

రాష్ట్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగులకు పే స్కెల్ అమలు చేస్తున్నారని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని, ప్రతి ఉద్యోగికి పది లక్షల రూపాయల జీవిత బీమాతోపాటు ఆరోగ్య బీమా 10 లక్షలు సౌకర్యం కల్పించాలని, పదవీ విరమణ చేస్తున్నవారికి 25 లక్షలు ప్రయోజనం చేకూర్చాలని, విద్యా శాఖ నియామకాల్లో వెయిటేజ్ కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యోగులు ఇప్పటికే 5 రోజుల నుంచి నిరవధికంగా సమ్మె చేస్తున్నారని, ప్రభుత్వం వారితో చర్చలు జరిపి న్యాయం చేయాలని యుగంధర్‌గౌడ్ కోరారు.

## ఆధ్యాత్మిక పరిమళాలు గుభాళించిన తిరుగీతికలు : డా. కె.వి.రమణాచారి

**రవీంద్రభారతి, డిసెంబరు 15 ప్రభాతవార్త :** గోదాదేవి తమిళంలో రచించిన 30 పాశురాలు 30 పాటలను విఖ్యాత వాగ్గేయకారుడు పుట్టపర్తి నారాయణాచార్యుల కుమార్తె డా. పుట్టపర్తి నాగపద్మిని తిరుగీతికల పేరిట తెలుగులోకి అద్భుతంగా అనువదించగా నాగపద్మిని కుమార్తె వంశీప్రియా ధర్మరాజ్ భక్తిపారవశ్యంతో గానంచేసి ఆధ్యాత్మిక పరిమళాలను గుభాళింపజేశారని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. సరస్వతీ పుత్ర కళాపీఠం, శ్రీరాగా క్రియేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో చంద్రశేఖర్ భరద్వాజ్ నిర్వహణలో ఈ పాటలకు సంబంధించిన ఆడియో, వీడియోల లోగోలు, క్యాసెట్లను ఆవిష్కరించి ప్రసంగిస్తూ అన్నారు. విష్ణుప్రియా 30 తిరుగీతికలని 20కిపైగా రాగాలలో అత్యద్భుతంగా స్వరపరిచారని, ఆమె సంగీత దర్శకురాలే కాక శ్రావ్యంగా ఆలపించే చక్కటి స్వరం ఆమె సొంతమని, వెయ్యికిపైగా కీర్తనలు, పాటలు రాసిన చక్కటి రచయిత్రి కూడా అంటూ రమణాచారి కొనియాడారు. ప్రఖ్యాత ప్రవచనకర్త డా. అనంతలక్ష్మి ముగ్గు




తిరుగీతికలు ఆడియో వీడియోలను ఆవిష్కరిస్తున్న రమణాచారి, అనంతలక్ష్మి, నాగపద్మిని తదితర అతిథులు

రు మహిళలు రచన, సంగీతం, గానం చేయగా తాను ముఖ్యఅతిథిగా పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందన్నారు. చివరిగా తిరుగీతికల సంగీత దర్శకురాలు విష్ణుప్రియ డా. కె.వి.రమణాచారి చేతులమీదుగా ఆడియో వీడియోలు ఆవిష్కరణ జరగడం తమ భాగ్యమన్నారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా లేళ్ళపల్లి రమేష్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నాట్యం ద్వారా మానసిక ప్రశాంతత : హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి

**చిక్కడపల్లి డిసెంబరు 15 ప్రభాతవార్త:** ప్రాచీన కళారూపం అయిన నాట్యం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి అన్నారు. ఆదివారం రాత్రి వంశీ ఆర్ట్ థియేటర్స్, వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ ఆంధ్ర నాట్య కళాకారిణి పద్మమోహన్ దెందులూరికి పద్మశ్రీ డాక్టర్ నటరాజ రామకృష్ణ జీవిత సాఫల్య పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేత డాక్టర్ వంశీ రామరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ మాధవి దేవి హాజరై ఈ పురస్కారాన్ని ప్రధానం చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా పద్మ మోహన్ ఆంధ్ర నాట్య ప్రదర్శన తొలుత పుష్పాంజలి తో నాట్యాన్ని పద్మ శిష్యులు శ్రీవల్లి నర్తన నేహా లు అనతరం నవ జనార్ధన పారిజాతం లోని భామా కలాపం



ప్రముఖ ఆంధ్ర నాట్య కళాకారిణి పద్మమోహన్ కు పద్మశ్రీ డాక్టర్ నటరాజ రామకృష్ణ జీవిత సాఫల్య పురస్కార ప్రదానం చేస్తున్న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి

ను పద్మ మోహన్ రాశస్ఫోరకం గా అద్భుతంగా సాగింది. నట్టువాంగం పై డాక్టర్ కళా కృష్ణ, గాత్రంపై రమా జగన్నాథ్, మృదంగంపై బి జనార్ధన్, వయోలిన్ పై ఎం వాసు శాస్త్రి, ఫ్లూట్‌పై జె.దత్తాత్రేయులు, తబలపై వీరస్వామి తదితరులు వాద్యసహకారాన్ని అందించారు.

## వీఆర్వోల సమస్యలకు ఫుల్ స్టాప్ పెడతామని డిప్యూటీ సీఎం హామీ

**-తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు**

**చిక్కడపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖలోకి తీసుకొని ఆప్షన్ పద్ధతిలో రెవెన్యూ శాఖలో విలీనం చేయాలని కోరుతూ ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు గరికె ఉపేంద్రరావు ఆధ్వర్యంలో బంకా కృష్ణ, షేక్ నాగుల్ మీరా, కిషోర్, పాయం వెంకటేశ్వర్లు, ఇస్తాకర్, అహమ్మద్, షేక్ జానీవియాలు భట్టి విక్రమార్క ను కలిసి మెమోరాండం సమర్పించారు. వీఆర్వోలు అందరినీ ఎటువంటి షరతులు లేకుండా సమస్త విఆర్ఓలను ఆప్షన్ పద్ధతిలో పూర్వ విఆర్వోలను అందరిని కూడా రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని వినతిపత్రం అందించగా సమస్యలన్నీ త్వరలోనే పరిష్కారమవుతాయని హామీ డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. శాశ్వత ఉద్యోగులమైన పూర్వ విఆర్వోలకు 010 పద్దు ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాల్సి ఉండగా అవి రావడం లేదనీ, పదోన్నతులు కూడా రావడం లేదనీ, పదవి



డిప్యూటీ సిఎంను కలిసిన తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు

విరమణ అనంతరంరావాల్సిన ప్రయోజనాలు కూడా అందడం లేదు, 6, 12, 18, 24, సంవత్సరాంతపు ఇంక్రిమెంట్ కూడా ఇవ్వడం లేదు, సర్వీస్ క్రమబద్ధీకరణ, ప్రొబేషన్ డిక్లరేషన్ కూడా చేయడం లేదు, విఆర్వోలు తీవ్ర ఆందోళన జీవితాన్ని గడుపుతున్నారని గుర్తు చేశారు.

## చార్మినార్ పరిసర ప్రాంతాలలో విపరీతమైన రద్దీ

**- గుల్జారాహౌస్,ఫత్తర్‌గట్టి,కాలీకమాన్,మదీనా ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్య**



చార్మినార్ నుంచి గుల్జారాహౌస్ వరకు రద్దీ



మఛిలీ కమాన్ రోడ్డులో నిలిచి పోయిన వాహనాలు

**చార్మినార్,డిసెంబరు 15 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ చార్మినార్ పరిసర ప్రాంతాలలో ఆదివారం విపరీతమైన రద్దీ ఏర్పడింది. చార్మినార్, గుల్జారాహౌస్, లాడ్‌బజార్ రహదారులలో ప్రజలు నడవటానికి కూడ ఇబ్బందులు పాలయ్యారు. జంట నగరాలతో పాటు పలు ప్రాంతాలు నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు చార్మినార్ పరిసర ప్రాంతాలలోని షాపులతో పాటు తోపుడు బండ్లపై విక్రయించే వస్తువులు ఖరీదు చేయటానికి తరలి వచ్చారు. దీంతో చార్మినార్ పరిసరప్రాంతాలు ఆదివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు కిక్కిరిసి పోయాయి. చార్మినార్‌కు నాలుగు వైపుల ఉన్న రహదారుల మధ్యలో తోపుడు బండ్లపై పలు రకాల వస్తువులు అమ్ముతున్నారు. చార్మినార్ పరిసర ప్రాంతాలలో పాదచారులు కోసం ఏర్పాటు చేసిన ఫుట్ ఫాత్‌లు మీద కూడ చిన్న, చిన్న వ్యాపారులు జరుగుతున్నాయి దీంతో చార్మినార్ పరిసర ప్రాంతాలలో ప్రతీ రోజు రద్దీ ఏర్పడుతున్నది. కాగా చార్మినార్‌ను సందర్శించటానికి వస్తున్న పర్యాటకులు సైతం చార్మినార్ కట్టడానికి చేరుకోవటానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. రద్దీ కారణంగా వృద్దులు, చిన్న పిల్లలు చార్మినార్, గుల్జారాహౌస్, చార్‌కమాన్, కాలీకమాన్‌ప్రాంతాలలో ప్రయాణం చేస్తున్న సమయంలో నానా అవస్థలు పడుతున్నారు. ఆదివారం సాయంత్రం చార్మినార్ నుంచి గుల్జారాహౌస్ ఫౌంటెన్‌కు చేరుకోవటానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారు. ప్రజలు రద్దీతో ఇబ్బందులు పాలవుతున్న పాతబస్తీలో పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. చార్మినార్‌కు దగ్గరలో ఉన్న గుల్జారాహౌస్, కాలీకమాన్, మఛిలీ కమాన్, మేవాఫల్ కమాన్ ప్రాంతాలలో ఎక్కడికక్కడ వాహనాలు నిలిసి పోవటంతో ప్రజలకు ఇబ్బందులు తప్ప లేదు. గుల్జారాహౌస్‌లోని జైన్ మందిరం నుంచి గుల్జారాహౌస్ ఫౌంటెన్ వరకు, అదే విదంగా కాలీకమాన్ నుంచి గుల్జారాహౌస్ వరకు వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ ఏర్పడింది. గుల్జారాహౌస్ నుంచి మదీనా చౌరస్తాలోని సిగ్నల్ దాట డానికి ఆదివారం సాయంత్రం ఇరవై నిమిషాలు సమయం పట్టింది. రహదారులపై నడిచి వెళ్దామన్న వాహనాల రద్దీ వల్ల ప్రజలు సందేహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి హైదరాబాద్ పాతబస్తీలో రద్దీగా ఉన్నప్రాంతాలలో ట్రాఫిక్ నివారణ కోసం తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మౌలానా సయ్యద్ వహీద్ ఉద్దీన్‌హైదర్ జాఫ్రీ ఖిబ్లా అక్బారీ,మీర్ హైదర్ అలీ జాఫ్రీ

**చార్మినార్,డిసెంబరు 15 ప్రభాతవార్త :** పాతబస్తీలో జరిగిన కార్యక్రమంలో నూతన సంవత్సరానికి సంబంధించిన రెహనుమా -ఇ- అవామ్ (2025)క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మౌలానా సయ్యద్ వహీద్ ఉద్దీన్‌హైదర్ జాఫ్రీ ఖిబ్లా అక్బారీ, షియా అస్నా అషహరి వక్ఫ్ ప్రొటక్షన్ ఫ్రంట్ అధ్యక్షులు మీర్ హైదర్ అలీ జాఫ్రీ, జాహిద్ అలీ మీర్జా, హాసన్ ఉద్దీన్ హైదర్ జాఫ్రీ, అబిద్ ముస్వి, అక్బర్ రజ్వీ, సోహెల్ మూస్విలు పాల్గొన్నారు.

### స్వరగాన ధురీణ ప్రభాకరరావుకు ఆత్మీయ సత్కారం

**చిక్కడపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త:** రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో పద్మశ్రీ డాక్టర్ ఘంటసాల 102వ జయంతి సందర్భంగా సీనియర్ గాయకులు, స్వంగాన ధురీణ వి.ప్రభాకరరావుకు ఆత్మీయ సత్కరించే కార్యక్రమం 20న నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణకుమారి. ఎం.వి.సుబ్బలక్ష్మి వివరించారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో పూర్వ మైన్స్ డైరెక్టర్, మహర్షి విల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వీడి.రాజగోపాల్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీనటులు కోట శ్రీనివాసరావు హాజరై ప్రభాకరరావును సత్కరిస్తారని, ఎం.వి.రమణకుమారి. ఎంవి.సుబ్బలక్ష్మి స్వరసారథ్యంలో గాయనీ గాయకులు ఎంఆర్.శశిరేఖ, కనక, నిర్మల, దికర్, ఖాసీమ్, విజయకుమార్, కమలాకర్‌లు గానం చేస్తారన్నారు.

## రమాదేవి గొల్లకలాపం నృత్యరూపకం



గొల్లకలాపం కూచిపూడి నృత్యప్రదర్శనలో దృశ్యం

**నాంపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త :** శ్రీసాయి నటరాజ అకాడమీ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ప్రముఖ కూచిపూడి నాట్యగురువు డా. పి.రమాదేవి విప్రగా, ఆమె శిష్యురాలు మనశ్విని అవ్వారి గొల్లభామగా ప్రదర్శించిన గొల్లకలాపం కూచిపూడి నృత్యరూపకం విచ్చేసిన అశేష ప్రేక్షకులను తన్మయుల్ని చేసి మంత్రముగ్ధులను చేసింది. ఆత్మయజ్ఞం అనే గొల్లకలాపం 18వ శతాబ్ధంలో భాగవతుల రామయ్య రచించారు. వెంపటి వెంకటనారాయణ, భాగవతుల విస్సయ్య, వేదాంతం పార్వతీశం తదితర చాలామంది పురాణ కూచిపూడి భాగవతులు గొల్లవేషాన్ని చిత్రీకరించారు. 5దశాబ్దాలులగా ఈ గొల్లకలాపాన్ని ఎవరూ పూర్తిస్థాయిలో ప్రదర్శించకపోయినా 2004లో ప్రొఫెసర్ భాగవతుల సేతురామ్ భాగవతుల రామయ్య ఆత్మయజ్ఞం ఆధారంగా పూర్తినిడివితో గొల్లకలాపాన్ని డా. పి.రమాదేవి నేర్పించడమేకాక జాతీయ అంతర్జాతీయస్థాయిలో విస్తృతంగా ప్రదర్శించారు. డా. పి.రమాదేవి గొల్లకలాపాన్ని మేనశ్వినికి నేర్పించగా నేడు గురు శిష్యులు గొల్లకలాపాన్ని అద్భుతంగా ప్రదర్శించి ప్రశంసలందుకున్నారు. కళాశ్రీ డా. పి.రమాదేవి, డా. పశుమర్తి శేషుబాబు, స్వేతాప్రసాద్‌లు నట్టువాంగం; రేణుకాప్రసాద్ మృదంగం; సాయికుమార్ వయోలిన్; ఉమావెంకటేశ్వర్లు వేణువులతో అద్భుత వ్యాదసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు.

### 16న హరిహర క్షేత్రంలో పూజ కార్యక్రమాలు

**యూసుఫ్‌గూడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త :**

బోరబండ స్వరాజ్‌నగర్‌లోని శ్రీ హరిహర క్షేత్రంలో ఈనెల 16తేది సోమవారం నుంచి ధనుర్మాసం సందర్భంగా పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతి రోజు ఉదయం 6గంటలకు అస్టోత్తరం తిరుపావై సేవాకాలం, మంగళశాసనం, తదిదతర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి నిర్వాహకులు కలవల సత్యనారాయణ రావు తెలిపారు.

### సొంత డబ్బులతో రోడ్డు వేయించిన కాలనీ అధ్యక్షుడు



మణికొండ మున్సిపల్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో తన సొంత డబ్బులతో రోడ్డు వేయిస్తున్న కాలనీ అధ్యక్షులు ఉపేంద్రనాథ్‌రెడ్డి

**నార్సింగి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్‌నాంపూర్ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి తన సొంత నిధులతో రోడ్డు వేయించాడు. గోతులమయం అయిన రోడ్డు వలన మా కాలనీ ప్రజలు నిత్యం నరకయాతన పడుతున్నారని, మరమ్మత్తు చేయాలని, కొత్త రోడ్డు వేయాలని అనేక మార్లు మణికొండ మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిదులకు కాలనీ వాసులు విన్నవించారు. నెలలు గడుస్తున్నా ఎవరూ స్పందించలేదు. దీంతో విసుగెత్తిపోయిన కాలనీ అధ్యక్షులు బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి తన సొంత నిధులను వెచ్చించి కాలనీ వాసుల సమస్యను దూరం చేసేందుకు సీసీ రోడ్డు వేయించారు. కాలనీ అభివృద్ది కోసం స్థానికులను కలుపుకొని రోడ్లు, డ్రైనేజి, వీధి దీపాలు, పార్కుల అభివృద్ది కోసం అధ్యక్షుడు రేయింబవళ్లూ కష్ట పడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. కాలనీకి వచ్చే రోడ్డును కబ్జా నుంచి విడిపించాలని, పార్కులు, కమ్యూనిటీ స్థలాలను కబ్జాపాలు కాకుండా, భావి పౌరుల కోసం కాపాడాదాని కాలనీ వాసులు వివరించారు. నిత్యం కాలనీ వాసులకు అందుబాటులో ఉంటూ, మా ఇబ్బందులను అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నారని, వారు కూడా స్పందించకపోతే తన సొంత డబ్బులు వెచ్చించి మా సమస్యలు పరిష్కరిస్తున్నారని వెంకటేశ్వర కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉపేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కాలనీ ప్రజలంతా నన్ను నమ్ముకొని ఉన్నారని, ఏదో రకంగా వారి ఇబ్బందులు తీర్చడమే నా విధిగా భావించి సొంత నిధులు పెట్టి సీసీ రోడ్డు వేయించానని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దూరం చేయడంలో కలిగే సంతృప్తి అనంతమైందన్నారు.

## రసస్ఫోరకం అనంతర కవితా లహరి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కసిరెడ్డి వెంకటరెడ్డి, గౌరీశంకర్, రామదాస్, బడేసాబ్, దైవజ్ఞశర్మ తదితర అతిథులు

**నాంపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త :** వేమూరి రామకృష్ణ శర్మ కవిత్వం భక్తి, ఆధ్యాత్మికం, సామాజిక అంశాలను అద్భుతంగా సమన్వయపరుస్తూ రసస్ఫోరకంగా వెలువరించారని ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షుడు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఆచార్య టి.గౌరీశంకర్ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి విశిష్ట అతిథులు రామదాస్ తేజోవత్, పి.రాములు, దైవజ్ఞశర్మ, డా. ఎన్.బాలాచారి, డా. నాళేశ్వరం శంకరం, సమితి అధ్యక్షుడు పి.బడేసాబ్ తదితర అతిథులతో కలిసి వేమూరి అనంతర రామకృష్ణశర్మ రచించిన అనంతర కవితా లహరి పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. సభకుముందు డా. రాధాకుసుమ ఆధ్వర్యంలో జరిగిన కవిసమ్మేళనం, నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## ఎస్.జి.ఎఫ్.సంస్థ సేవలు అమోగం : జంపనప్రతాప్



బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో ఎస్.జి.ఎఫ్. టోర్నమెంట్ స్‌ను ప్రారంభిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

**కంటోన్మెంట్,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేరుతో స్థాపించిన ఎస్.జి.ఎఫ్.సంస్థ నియోజకవర్గంలో అనే సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. ఎస్.జి.ఎఫ్.నాకౌట్ షార్ట్ బౌండరీ ఓపెన్ టోర్నమెంట్స్ సీజన్ 3 క్రీడలను ఆదివారం బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో ఆయన ప్రారంభించారు. వాలీబాల్, పుట్‌బాల్ పోటీల్లో 25 జట్లు పాల్గొన్నాయి. విన్నర్స్‌కు 25 వేల నగదు, రన్నర్స్‌కు 12 వేలతో పాటు ట్రోఫీని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తరుణ్,సాయి, ప్రతాప్, అనీల్,శ్రీకాంత్,బాలు, వరప్రసాద్, పవన్ పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు ఎంతో అవసరం : ఎమ్మెల్యే తలసాని



కిద్మత్ పౌండేషన్ అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**కంటోన్మెంట్,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** ప్రాణపాయ స్థితిలో ఉన్న వారికి సకాలంలో వైద్య సేవలు అందించేందుకు అంబులెన్స్‌లు ఎంతో అవసరమని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. కిద్మత్ పౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఉచిత అంబులెన్స్‌ను ఆదివారం మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిద్మత్ పౌండేషన్ ప్రజలకు ఉచిత అంబులెన్స్‌సేవలను తీసుకు రావడం అభినందనీయమన్నారు. అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్‌సేవల కోసం 8096 188429 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతి నిధులు నిస్సార్ అహ్మద్, సయ్యద్ ఖలీల్, మైనార్టీ నాయకులు జమీర్, నోమాన్, వసీమ్‌లు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా సేవలు అందిస్తా : ఎమ్మెల్యే శ్రీగణేష్



ఎమ్మెల్యే శ్రీగణేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన దుబ్బాక కిషన్ తదితరులు

**కంటోన్మెంట్,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 4వ వార్డు ఎల్‌ఏసి కాలనీ అధ్యక్షుడు దుబ్బాక కిషన్ రావ్ ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా నియోజకవర్గం ప్రజలకు సేవలు అందిస్తామన్నారు.

## జిహెచ్‌ఎంసి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఒక నిండు ప్రాణం బలైంది -ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

జిహెచ్‌ఎంసి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఒక నిండు ప్రాణం బలైందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్ ఇందిరగాంధీ పురంలో నాలలో పడి చనిపోయిన సంఘటన స్థలాన్ని స్థానిక కార్పొరేటర్ పండల సతీష్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో కూల్చివేసిన నాలా గోడను కట్టకుండా వదిలేయడంతో ఆడుకుంటూ నాలాలో ఎనిమిది సంవత్సరాల మోజామిల్ అనే బాలుడు కొట్టుకయాడు. మృతదేహం హుస్సేన్ సాగర్ లో లభ్యమైందని కనీసం అధికారులు స్పందించకుండా పలుమార్లు ఫోన్ కాల్ చేసిన జిహెచ్‌ఎంసి కమిషనర్ స్పందించకపోవడం ఇంత నిర్లక్ష్యంగా అధికారులు పనిచేయడం వల్లనే బాలుడు మృతి చెందాడని బాధిత కుటుంబానికి జిహెచ్‌ఎంసి అధికారులు అండగా నిలిచి నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పండల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, శ్రీహరి, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, గౌస్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పాలనే బాగుంది : ఎస్.యాదగిరి

**అడ్డగుట్ట,డిసెంబర్ 15 ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వమే చాలా భాగుందని తెలంగాణ ఉద్యమ కారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి తెలిపారు. అడ్డగుట్ట వ్యవస్థాపక అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఆదివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ అడ్డగుట్ట డివిజన్ ప్రాంతాల ప్రజలకు, తెలంగాణ ఉద్యమ కారులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృషి ్టకి తెచ్చినట్లైతే సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయు జేపిసి ప్రతినిధులు ప్రఫూల్ రెడ్డి, సత్యమ్మ, వెంకటలక్ష్మి, అరుణ, కమల,సరిత, రాజయ్య, నరి స్‌ంహ్మా, ఎల్లమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఐటి కారిడార్‌లో ఉత్సాహంగా హెచ్‌సిఎల్ సైక్లోథాన్

**గచ్చిబౌలి, డిసెంబరు 14 ప్రభాతవార్త**

గచ్చిబౌలి ఐటి కారిడార్‌లో హెచ్‌సిఎల్ సైక్లోథాన్ హైదరాబాద్ మొదటి ఎడిషన్ ఆదివారం ఉత్సాహంగా కొనసాగింది. సైక్లోథాన్‌లో భాగంగా 52 కిలోమీటర్ల ప్రొఫెషనల్ రోడ్ రేస్, అమెచ్యుర్ రోడ్ రేస్, 23 కిలోమీటర్ల ఎంబిటి రేస్, 10 కిలోమీటర్ల గ్రీన్ రైడ్ నిర్వహించారు. వీటితో పాటు పలు విభాగాల్లో నిర్వహించిన సైకిల్ రైడ్లలో మొత్తం 1500 మంది సైకిలిస్టులు పాల్గొన్నారు. ఐటి కారిడార్ పరిధిలోని లెమన్ ట్రీ హోటల్ వద్ద సైకిల్ రైడ్‌ను హెచ్‌సిఎల్ గ్రూప్ స్ట్రాటజీ అధ్యక్షుడు సుందర్ మహాలింగం, అసోసియేట్ వైస్ ప్రసిడెంట్ రజత్ చందోలియా తదితరులు హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఐటి కారిడార్ పరిధిలోని కోకాపేట కూడళి నుంచి కొల్లూరు జంక్షన్ వరకు ఈ రైడ్ కొనసాగి, తిరిగి ఐటి కారిడార్‌కు చేరుకుంది. వివిధ కేటగిరీల్లో నిర్వహించిన రైడ్లలో విజేతలుగా నిలిచిన వారికి 33.6లక్షల రూపాయల బహుమతులు అందజేశారు. 52 కిలోమీటర్ల రోడ్‌రేస్‌లో పురుషుల విభాగంలో దినేష్‌కుమార్, మహిళల విభాగంలో ముస్కాన్, 52కిలోమీటర్ల రోడ్‌రేస్‌లో నిహాల్ నధాఫ్, అర్పిత కేతన్, 23కిలోమీటర్ల రోడ్‌రేస్‌లో హర్ష్ పవార్, బార్నాలీ మెహతా, 23 కిలోమీటర్ల అమెచ్యూర్ రేస్‌లో అన్వేష్ పరీఖ్, సంధ్యా మౌర్యలు విజేతలుగా నిలిచారు. రైడ్ ప్రారంభోత్సవం సందర్భంగా సుందర్ మహాలింగం మాట్లాడుతూ సైక్లింగ్‌తో శారీరక వ్యాయామం పెంచుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించవచ్చని అన్నారు. ముఖ్యంగా కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న హైదరాబాద్ వంటి నగరాల్లో సైక్లింగ్‌ను రోజు వారి జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. సైక్లింగ్‌ను ఫిట్‌నెస్ క్రీడగా భవిష్యత్ తరాలు గుర్తించేందుకు ఇటువంటి రైడ్‌లు మరిన్ని చేపట్టాలన్నారు. ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించేందుకు సైక్లింగ్‌ను సాధనంగా ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిఎల్ టెక్ డిజిటల్ బిజినెస్ కార్పొరేట్ వైస్ ప్రసిడెంట్ పవన్ వాడిపల్లి, టెక్ ఎవిపి శివప్రసాద్, టెక్ ఎక్జిక్యూటీవ్ వైస్ ప్రసిడెంట్ నిర్మలా దాట్ల, సిఎఫ్‌ఐ డైరెక్టర్ వివిన్ సింగ్ పాల్గొన్నారు.




సైకిల్ రైడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సైక్లిస్టులు

## ప్రశాంతంగా గ్రూప్ -2 పరీక్షలు

**కంటోన్మెంట్,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించిన గ్రూప్ -2 పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. సికింద్రాబాద్ తుకారాం గేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సెయింట్ జాన్స్‌చర్చి జూనియన్ కాలేజీలో 468 అభ్యర్థులు రాయాలిస్‌ఉండగా 215 మంది అభ్యర్థులు హాజరైయ్యారు. మారేడ్‌పల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ ఉమెన్స్‌కళాశాలలో 348 మందికి 164 మంది అభ్యర్థులు హారైయ్యారు. అదే విధంగా ఎలక్ట్రానిక్స్ ఇన్‌స్టిట్యూట్‌లో 504 మందికి 238 మంది అభ్యర్థులు హాజరైయ్యారు.

## కంటోన్మెంట్‌లో బిజెపిని మరింత పటిష్టం చేయాలి : శ్యామ్ సుందర్ గౌడ్



కంటోన్మెంట్ బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్ తదితరులు

**కంటోన్మెంట్,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిజెపి పార్టీని పటిష్టం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు చురుకుగా పనిచేయాలని మహంకాళి జిల్లా బిజెపి అధ్యక్షుడు బి. శ్యామ్ సుందర్ గౌడ్ తెలిపారు. ఆదివారం మహేంద్రహిల్స్‌లో నిర్వహించిన కంటోన్మెంట్ బిజెపి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు ఇచ్చారు. బిజెపి నియమ నిబంధనలను ప్రజలకు వివరించాలని, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడి చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి, పాలన విధానాన్ని రాష్ట్రంలో కా ంగ్రెస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ వంశా తిలక్, బిజెపి నాయకులు టోపీ శంకర్, కొంతం నరేశ్, సతీష్, అజయ్ యాదవ్, వీరవర్ధన్ గౌడ్, చిన్న వీరయ్యలతో పాటు వివిధ వార్డులకు చెందిన అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ అధ్యక్షులు ఎన్నిక



అధ్యక్షులుగా ఎన్నికైన వారిని సన్మానిస్తున్న బిజెపి సభ్యులు

**పేట్ బషీరాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

బీజేపీ సాదస్య అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సూరారం డివిజన్ నెహ్రూ నగర్‌లోని సాధన స్కూల్ 269 బూత్ అధ్యక్షులుగా దిలీప్ రెడ్డిని, 267 బూత్ అధ్యక్షునిగా సాయి ముదిరాజ్‌ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బక్క శంకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కేశవ్ యాదవ్, జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ దీపక్, డివిజన్ అధ్యక్షుడు దుర్యోధన రావు పాల్గొన్నారు.

## సెమి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న శంభీపూర్ క్రిష్ణ

**దుండిగల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ చర్చ్ గాగిల్లాపూర్‌లోని చైతన్య కాలనీ హార్మోన్ పెంతుకొస్తూ చర్చ్, పార్క్ సెంట్రల్‌లో ఆదివారం క్రైస్తవ సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన సెమి క్రిస్మస్ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అమరం గోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి, పాస్టర్ వి.ఎస్ రావు, సతీష్, క్రైస్తవ సోదరి సోదరమణులు పాల్గొన్నారు.



సర్దార్ వల్లభాయ్‌పటేల్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పులిగారి గోవర్ధన్‌రెడ్డి

## సెన్సార్ బోర్డ్ సభ్యురాలిగా భవాని కళ్లెపు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:**

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సెన్సార్) ఇటీవల ఏర్పాటైన అడ్వయిజరీ కమిటీకి హైద్రాబాద్ నగరానికి చెందిన భవానీ కళ్లెపు నూతన సభ్యురాలిగా నియామకమైంది. సామజిక సేవతో పాటు, సాంస్కృతిక తదితర కార్యక్రమాల రంగంలో ముందున్న భవానీ సేవలకు గుర్తింపుగా ఈ పదవి వరించింది. భవానీ మాట్లాడుతూ తనకు ఈ పదవి వరించడం ఎంతో ఆనందంగా ఉందని, కమిటీ నియమ, నిబంధనలు, సలహాలు, సూచనలకు తనవంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని, బోర్డ్ నిబంధనలకు లోబడి అధికారులతో పాటు, తోటి కమిటీ సభ్యులను కలుపుకొని పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా తన నియామకం పట్ల కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తాను రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నట్లు హైద్రాబాద్ సెన్సార్ బోర్డ్ రీజనల్ ఆఫీసర్ షిఫాలీ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. భవానీ ఎంపిక పట్ల రవి దన్నపునేని, వాసుదేవ రావు, అజిత్ సాగి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

### బిజెపి బాగ్‌అంబర్‌పేట బూత్‌కమిటీ అధ్యక్షుడుగా వెంకటరమణ



**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బాగ్ అంబర్‌పేట డివిజన్‌లోని బూత్ నెంబర్ 15 అధ్యక్షులుగా ఎం.వెంకటరమణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ వి.గౌతమ్ రావు నూతనంగా ఎన్నుకోబడిన బూత్ అధ్యక్షులు వెంకటరమణ ని శాలువాతో సన్మానించడం జరిగింది. ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు,డివిజన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి.ఆనంద్‌గౌడ్ నియామక పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పి గోవర్ధన్ రెడ్డి, డివిజన్ బిజెపి అధ్యక్షులు చుక్క జగన్, బిజెపి నాయకులు శివరావు, మల్కిరెడ్డి మల్లారెడ్డి, మహమ్మద్ షరీఫ్, గోనె రమేష్ , హరి నాయక్, సురేష్ గౌడ్ ఇంకా అనేకమంది నాయకులు బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : కార్పొరేటర్



అన్నప్రసాదం పంపిణీ లో పాల్గొన్న కార్పొరేటర్ చీరె సుచిత్రా,శ్రీకాంత్ దంపతులు.

**బేగంపేట డిశంబరు 15,ప్రభాతవార్త**

సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్ అన్నారు.ఆదివారం క్లాక్ టవర్ వద్ద పౌర్ణమి సందర్భంగా అన్నదానం నిర్వహించారు.తెలంగాణా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో భాగమైన సికింద్రాబాద్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సోదర అనుబంధ సంఘాలతో కలుపుకొని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పేదలకు ఉచిత మందుల పంపిణీ,ఫీజుల పంపిణీ,ఉచిత బియ్యం పంపిణీ,ఉచిత వివాహ కార్యక్రమాలు,అమావాస్య అన్న ప్రసాద కార్యక్రమం,ద్వాదశి అన్న ప్రసాద కార్యక్రమం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ దానిలో భాగంగా ఆదివారం పౌర్ణమి సందర్భంగా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చీరె శ్రీకాంత్, అధ్యక్షులు మర్యాల జగదీశ్వర్,పాలూరి సురేష్,బేజుగం శ్రీనివాస్,చిదూర నరసింహారావు,అక్షంతల మనోజ్‌కుమార్ అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

### ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ



అయ్యప్ప స్వామి మహాపడి పూజ చేస్తున్న మంచ్ జనరల్ సెక్రటరీ మాగి ప్రభాకర్ కుటుంబసభ్యులు

**బేగంబజార్,డిసెంబర్ 15ప్రభాతవార్త:** స్వామి వివేకనందనగర్ కనక దుర్గమ్మ మణికంఠ ఆశ్రమం వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంతోష్‌చార్యులు ఆయప్పస్వామి,గణపతి పూజలను చేశారు. మణికంఠ సన్నిధానం గురుస్వాములు పెంజర్లశ్యామ్ కుమార్‌గురుస్వామి,ఎల్లయ్యగురుస్వామి,సిహెచ్ యాదగిరి గురుస్వామి ఆద్వర్యంలో అయ్యప్పస్వామి భక్తి గీతాలను ఆలపించారు.బిఆర్ఎస్ సీనియర్ నాయకులుపుస్తే శ్రీకాంత్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు.ఈ పూజ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎం.పి సదానంద్,ఆలయ కమిటి అధ్యక్షులు పోల్లే నాగేష్,మంచ్ అధ్యక్షులు గురుచరణ్,యువజన అధ్యక్షులు పి.మహేందర్,గురుస్వాములు జయపాల్‌స్వామి ,బద్రిగురుస్వామి,పవీణ్‌కుమార్‌గురుస్వామి,శివగురుస్వామి, అయ్యప్పస్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజెపి

**-టియూసిఐ జాతీయ కార్యదర్శి దొంతి రాజేష్ కన్నా**
**-ముగిసిన టియూసిఐ మహాసభలు**




ప్రసంగిస్తున్న టియుసిఐ జాతీయ కార్యదర్శి దొంతి రాజేష్ కన్నా

**చిక్కడపల్లి డిసెంబరు 15 ప్రభాతవార్త:**

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చాక కూడా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని విమర్శించారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్ భవన్లో మూడు రోజులపాటు జరిగిన టీయూసీఐ మహాసభలు ముగిశాయి. ఈ సందర్భంగా దొంతి రాజేష్ కన్నా మాట్లాడుతూ... కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన చట్టాలను కేంద్ర ప్రభుత్వం రూపొందించడం అత్యంత బాధాకరం అన్నారు. ఇందులో భాగంగానే కార్మిక వర్గాలను సమైఖ్య పరిచి తమ పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. టీయూసీఐ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఫ్రెడ్డి కె థాజత్ మాట్లాడుతూ... కార్మికులు అంతర్జాతీయంగా పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులను నిర్వీరియం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. పని గంటలు, యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, కనీస వేతనాల చట్టం, భద్రత హక్కులు, ఫ్యాక్టరీ చట్టాలను నిర్వీరియం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. మళ్లీ హక్కులను సాధించేకునేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. దేశంలోని 10 రాష్ట్రాల నుంచి 200 మంది ప్రతినిధులు హాజరైయ్యారు. ప్రధాన కార్యదర్శి చార్లస్ జార్జ్ నివేదిక ప్రవేశపెట్టగా ప్రతినిధులందరు చర్చించి ఆమోదించారు. భవిష్యత్ మరల పోరాడి సాధించేందుకు సమరశీల పోరాటాలు ఆవశ్యకతను మహాసభ గుర్తించి, ఆ దిశలో కార్యచరణ రూపొందించుకుని కార్యక్రమాలు కొనసాగించాలని మహాసభ పిలుపునిచ్చింది. చివరిగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యకుడుగా ఫ్రెడ్డీ కె థాజత్, ప్రధాన కార్యదర్శిగా చార్లస్ జార్జ్, కార్యదర్శులుగా ఆదేశ్ బన్సోడే, మరీదు ప్రసాద్ బాబు, బధ్రీ ప్రసాద్ మిశ్రా, డి. రాజేష్, కోశాధికారిగా టిబి మినీ, కార్యవర్గ సభ్యులుగా రాకేష్ వర్మ, కుమార్ లను మహాసభలో పాల్గొన్న ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో 25 మందితో కేంద్ర కమిటీ, మరో 21 మందితో జనరల్ కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా మహాసభ ప్రతినిధులు ఎన్నుకున్నారు.

## మహిళా సాధికారితే లక్ష్యం : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**- సికింద్రాబాద్ జెసిఐ ఆధ్వర్యంలో 100 కుట్టుమిషిన్లు పంపిణీ**



మహిళలకు కుట్టుమిషిన్లు పంపిణీ చేస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**బేగంపేట డిశంబరు 15,ప్రభాతవార్త**

మహిళా సాధికారితే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అతివల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తుందని,పేద,మధ్య తరగతి కుటుంబాలకు చెందిన మహిళలకు ఉపాధి కల్పించడమే ముఖ్యఉద్దేశ్యమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు.మహిళలకు డ్రోన్ వినియోగంపై శిక్షణ ఇచ్చేందుకు డ్రోన్ దీదీ పథకాన్ని ప్రారంభించామన్నారు.దేశ వ్యాప్తంగా 1500 గ్రామాల్లో డ్రోన్ దీదీ పథకం అమలవుతుందని అన్నారు.ఆదివారం పీజీరోడ్డులోని ఆర్య వైశ్య అభ్యుదయ సంఘంలో జేసీఐ సికింద్రాబాద్ మరియూ జేసీఐ సికింద్రాబాద్ జూనియర్ ఛాంబర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మిషిన్ 100మిషిన్స్ అని 100కుట్టు మిషన్లు పేద మహిళలకు పంపిణీ చేసే కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళల ఉపాధి అవకాశాలను పెంచాలనే దృక్పథంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.పొదుపు సంఘాలకు రుణాలు అందించడం,స్టార్టప్ కంపెనీలలో మహిళలకు అవకాశాలు అందిస్తున్నట్లు తెలిపారు.దేశ వ్యాప్తంగా 1500గ్రామాల్లో డ్రోన్ దీదీ పథకం కింద వ్యవసాయ సంబంధిత పనులకు డ్రోన్‌లను వినియోగించేలా మహిళలకు శిక్షణ ఇచ్చిన ఘనత ప్రధాని మోడీకే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో మోండా కార్పోరేటర్ కొంతం దీపిక,చతుర్వేది గోవింద్, చందన్,దిలీప్,సుధన్వ,వరుణ్,కార్తీక్,సందీప్ సలికే,సందీప్ నిర్లకంటే,భావేష్,నాగ శ్రీధర్,సిరీస్‌జవాజి,నవీన్,హరి దర్శన్,సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు జ్ఞానమాల

**అడ్డగుట్ట, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**

డిబిఎఫ్ ఆధ్వర్యంలో తుకారంగేట్‌లోని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాలను వేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్వి పులి కల్పన, నగర కన్వీనర్ ఉమక్క, సుజాత, పార్వతి, కవిత, స్వాతి, రోజి పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు జ్ఞానమాల వేస్తున్న దృశ్యం

## సెపక్‌తక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యవర్గం ఎన్నిక

**- నేషనల్ సెక్రటరీగా పెరిక సురేష్**




సెపక్ తక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యవర్గం ఎన్నిక సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పుష్పగుచ్చంతో సత్కరిస్తున్న పెరిక సురేష్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 15 ప్రభాతవార్త**

గ్రామీణ స్థాయి నుంచి జాతీయ అంతర్జాతీయ స్థాయికి సెపక్‌తక్రా క్రీడను మరింత విస్తృతం చేస్తామని సెపక్‌తక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ సెక్రటరీ పెరిక సురేష్ అన్నారు. సెపక్ తక్రా ఫెడరేషన్ ఆఫ్ఇండియా జాతీయ కార్యదర్శిగా నూతనంగా పెరిక సురేష్ ఎన్నికైయ్యారు. ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన యానివల్ జనరల్ బాడీ మీటింగ్‌లో నూతన జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఫెడరేషన్ జాతీయ అధ్యక్షునిగా యోగేంద్రసింగ్ దయాను ఎన్నుకోగా, సెక్రటరీగా పెరిక సురేష్ ఎన్నికైయ్యారు.సురేష్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు.ఈ కార్యక్రమంలో గోవా మాజీ డిప్యూటీ సీఎం చంద్రకాంత్ కల్వేకర్, వైఎస్ ప్రెసిడెంట్ నరేష్‌కుమార్,ఇంటర్నేషనల్ వైఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్.ఆర్.ప్రేంరాజ్ ఎన్నికల అబ్జర్వర్‌గా వ్యవహరించారు. ఇంటరేషనల్ సెపక్‌తక్రా ఫెడరేషన్(ఐఎస్‌టీఏఎఫ్)జనరల్ సెక్రటరీ దటుక్‌అబ్దుల్ హాలిమ్ బిన్ కదర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జీ.శ్రీనివాసులు, తెలంగాణ సెక్రటరీ బి.శ్రీనివాస్ రెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా పెరిక సురేష్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి జాతీయ అంతర్జాతీయ స్థాయికి సెపక్‌తక్రా క్రీడను ప్రజల్లోకి తీసుకువెళ్లి యువతను ప్రోత్సహిస్తామని తెలిపారు.

## నిజాంపేట ప్రభుత్వ భూములలో కబ్జాల పండగ

**-ప్రభుత్వ భూములన్నీ హాంఫట్..**

**నిజాంపేట్, డిసెంబర్ 15, ప్రభాతవార్త**

ఒకవైపు నిజాంపేట కార్పొరేషన్ ప్రస్తుత పాలకమండలి పదవీకాలం దగ్గర పడుతుండడంతో కార్పొరేషన్‌లోని వివిధ సర్వే నెంబర్లలో ముఖ్యంగా సర్వేనెంబర్ 82,87,96,191, 186,342, 344,345 లోని ప్రభుత్వ భూములలో గతంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు వెలిశాయని స్థానిక రెవిన్యూ అధికారులు తూతూ మంత్రంగా కూల్చి వేయడం జరుగుతుంది. కబ్జాదారులకి కాదేది అనర్థం అన్నట్టుగా ఒకటి కూల్చివేస్తే అదే ప్రదేశంలో నాలుగు అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయి. అధికారుల ప్రజాప్రతినిధుల అండదండలతో ప్రభుత్వ భూములు కబ్జా చేసి దర్జాగా నిర్మాణాలు చేస్తున్న మున్సిపల్ రెవెన్యూ అధికారులు స్పందించడం లేదు. కబ్జా చేసుకున్న కబ్జాదారులు మాత్రం 59 జీవో కింద దర్జాగా రెగ్యులరైజ్ చేసుకుంటున్నారని, ప్రభుత్వ భూములలో అక్రమ దందాలలో ఒకరికొకరు సహాయం చేసుకుంటూ లబ్ధి పొందుతున్న వారందరి లిస్టు త్వరలోనే బయటపెడతామని నిజాంపేట బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ తెలియజేశారు.


**BEFORE THE COURT OF HONORABLE DEBTS RECOVERY TRIBUNAL-II AT HYDERABAD**
**O.A NO: 365 OF 2024**

Between:
**BANK OF MAHARASHTRA** Secunderabad branch office at Shop No: 1 Ground Floor, Minerva Complex, MG Road, Secunderabad 500003 Rep by **Sri. Vasanth Kumar** S/o Sri Lala Raj Kumar, Chief Manager a/a 43yrs, **...APPLICANT**

And

**Smt. SAMARLA ANUSHA** W/o Sri Mekala Ravinder, a/a 34 yrs, Occ: Business, H.No: 3-3, Valigonda, Yadadri Telangana 508112 **...DEFENDANTS**

Please take notice that the applicant has filed the above O.A for recovery of money. The above said case is posted to **21-01-2025 at 10.30 A.M.** in the above Court. The Defendants may approach this Honorable Court with valid documents either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

// BY ORDER OF THE COURT//

**TSS KRISHNA**
**Advocate**
OFF : H.No.8-3-167/A/29, Vikaspuri Colony, Near A.G's Colony, Hyderabad-500038
**Mobile: 7396970010,**
**E-mail: tsskrishna@gmail.com**

**PUBLIC NOTICE**

**General public** are hereby informed that my client **M/s. SWITCHING AVO ELECTRO POWER LIMITED,** CIN :- U31200WB2004PLC098363, Located at # 7-8-313/1, Goutam Nagar, Ferozguda, Balanagar, Medchal-Malkajgiri-500011, Represented by its Authorized Person, Vide, Board Resolution, Mr. Gutti Venkat Ramana, is the absolute owner and possessor of the Industrial Building located at # 7-8-313/1, Goutam Nagar, Ferozguda, Balanagar, Medchal - Malkajgiri - 500011, bearing Municipal No.7-8-313/1 (Vide PTI No. 1140702499) having G+2. That the Schedule Property is :-All that H.No.7-8-313/1 and H.No.7-8-313/1/NR, admeasuring 180.00 Square yards or equivalent to 150.48 Square Meters, Consisting Ground + 2 upper Floors, on Plot Nos.165 Part and 166 Part in Survey No.19, situated at Goutham Nagar, FEROZGUDA VILLAGE, Balanagar Mandal, under GHMC, Moosapet Circle, Medchal Malkajgiri District, Telangana, and bounded by: NORTH: 30'-0" Wide Road. SOUTH: Neighbour's Plot EAST : Part of Plot No.165.WEST : Part of Plot No.166. having purchased the same from Sri B. SRINIVAS REDDY, S/o. Late B. Papi Reddy, and the said Property was registered at the office of SRO, Balanagar, bearing Doc. No. 1140/2013 from the date of purchase my client is in continuous possession and enjoyment of the same as absolute owner. That my client states, while getting the Photostat copies and colour Xerox copies of the said document along with the Link documents through his employee it was found that the following link documents were missing :- Deposit of Title deed :- Document No. 109/2007 at SRO Balanagar, Re-conveyance Deed:- Document No. 294/2010 at SRO Balanagar , Deposit of Title deed:- Document No. 565/2010 at SRO Balanagar, Re-conveyance Deed:- Document No. 897/2012 at SRO Balanagar,and One GHMC (permission) Original Document:- PRO. No. 10866/BPS/Cirno.14/W.Z/08 dated **18-02-2012.** If any one finds the documents please contact and handover to the below mentioned addressed.
Therefore, my client through this notice informthe general public at large that the link documents shall not be used / misused by anybody doing so, the same will be at his own risk and if anybody is having any claim of the property may approach the under signed within (07) days from the publication.

**Sd/- G S JAGANNATH, K NAGA SANTOSH, VIKRAMACHARY, K SURESH NAIK, SWAPNA SHARMA**
**Advocates**
Plot No.137, "Sai Dham", Road No.4, BPM Green lands colony, Peerzadiguda, Medipally Post, Medchal-Malkajgiri Dist -500098,
**Contact:- 8247253245 / 9885279055**

**IN THE COURT OF THE HONBLE II ADDL DISTRICT AND SESSIONS JUDGE-CUM-II ADDL.MSJ-CUM-II ADDL. FAMILY COURT,MEDCHAL**
**O.S. No 39 of 2024**

**BETWEEN:-**
**1. Sri T. Suresh Babu** S/o T. Mallikarjuna aged about 35 years, Occ: PVT Employee R/o H. No 2-176, Gonegandla, Pedda Nelatur, Kurnool, Andhra Pradesh 518463,.
**2. Sri Bethamalla Naresh** S/o Bethamalla Venkanna, aged about 33 years, Occ : Self employed, R/o H.No 2-32, Bojjannapet, Narsimhulapet, Mungaleveedu, Warangal, Telangana State 506368
**3. Sri Ediga Prabhakar Goud** S/o Ediga Chandranna, aged about years, Occ : Self employed, R/o H. No Plot No 19, Yadama Nagar, Preen filed Alwal-500015 **..... Plaintiffs/Defendants**

**AND**

**1. Ramdasspally Madhuri** W/o Gangyada Anil Kumar, aged about Major years, Occ:
a) R/o"A" Block, 605, Risinia Trendilla, Bachupally, Medchal Malkajgiri District, Telangana state. Pin Code 500090
b) R/o villa No 295, Hill county, Bachupally, Hyderabad.
**2. Anil Kumar Gangyada** S/o Not known aged about Major, Occ: PVT Employee
a) R/o"A" Block, 605, Risinia Trendilla, Bachupally, Medchal Malkajgiri District, Telangana state. Pin Code 500090
b) R/o villa No 295, hill county, bachupally, Hyderabad. **...Respondents / Defendants**

This is to bring to the kind notice of Anil Kumar Gangyada and Ramdasspally Madhuri , R/o "A" Block, 605, Risinia Trendilla, Bachupally, Medchal Malkajgiri District, Telangana state. Pin Code 500090 That Sri T. Suresh Babu and others filed O.S.39/2024 in the court of The honble II Addl district and sessions judge -cum-II Addl.msj- cum- II Addl. Family Court, Medchal in seeking injunction on suit schedule properties.
The Hon'ble Court had directed you to appear before The Hon'ble II Addl District and Sessions judge-cum-II Addl.msj-cum-II Addl. Family Court,medchal on 30-12-2024 by 10.30 AM failing which the matter will heard in decided and your absence.

**(BY ORDER OF THE HON'BLE COURT)**
**Sd/- V. PREETI REDDY, ADVOCATE**
**Office "SHRIMAYE" 3-5-942, Himayatnagar Hyderabad-500029 Mobile No. 09246342410**

